TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను


నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 76 ISSUE NO : 76 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | మంగళవారం, ఆగష్టు 19 2025 Tuesday,August,19,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

- బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు
- రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి
- బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సిఎం





**హైదరాబాద్,ఆగస్ట్18:** బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని మిగతా2లో...




# ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

- గగన్యాన్ తదితర అంశాలపై చర్చించామని మోడీ ట్వీట్


**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భ ంగా శుభాంశు తన రోదసి ప్రయాణ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. యాత్ర విజయవ ంతంపై మోదీ ఆయన్ను అభినందిం చారు. శుభాంశు శుక్లాతో సంభాషణ గొప్పగా సాగింది. అంతరిక్షంలో ఆయన అనుభవాలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతి, భారత్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్ సహా అనేక అంశాలపై చర్చించాం. రోదసిలో శుభాంశు సాధించిన ఘనత పట్ల యావత్ దేశం గర్విస్తోం దని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా మిగతా2లో...

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

- అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్
- ఘటనాస్థలంలో ఐదుగురు..చికిత్స పొందుతూ ఒకరు మృతి
- ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
- 5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
- ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు
- ఘటన దురదృష్ణకమన్న కెటిఆర్, కవిత



**హైదరాబాద్,ఆగస్ట్18:** రామంతా పూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మర ణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగిం పు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు మిగతా2లో...



# జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ కాల్..

- తమకే సపోర్ట్ ఇవ్వాలని రిక్వెస్ట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేశారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక మిగతా2లో...


# ఓబులాపురం మైనింగ్ కేసు

## మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు




# ఇదో చెత్త సర్కార్

## ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం



**హైదరాబాద్,ఆగస్ట్18:** తెలంగాణ లో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడు తున్నాయి. ఈ వర్షాకా లం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' మిగతా2లో...

# ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** మహారాష్ట్ర గవర్న ర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఢిల్లీ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మిగతా2లో...



# భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

## అవార్డు పొందిన సినీ ప్రముఖులకు సిఎం సన్మానం

**హైదరాబాద్,ఆగస్ట్18:** భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్‌ను నిలపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.. సినిమా రంగం ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతను మిగతా2లో...

# 2040 నాటికి చంద్రుడిపై అడుగు

- జాబిల్లిపై త్రివర్ణ పతాకం ఎగరవేస్తాం
- లోక్‌సభలో శుభాంశు శుక్లాపై మంత్రి వెల్లడి
- బీహార్‌పై చర్చించాలంటూ విపక్షాల వాకౌట్



**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో 2040లో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఈ మేరకు లోక్‌సభలో ప్రసంగించారు. శుభాంశు శుక్లా యాత్ర విజయవంతం కావడంతో పలు అంశాలను ఆయన ప్రస్తావించారు. ఇందులో భాగంగా 2026లో మానవరహిత అంతరిక్ష యాత్ర చేపట్టడానికి భారత్ చర్యలు తీసుకుంటుందని.. 'వ్యోమ్మిత్ర' అనే రోబోతో మిగతా2లో...

# అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

- గచ్చిబౌలి కార్యాలయానికి 18న సిఎం శంకుస్థాపన
- అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యమన్న పొంగులేటి



**హైదరాబాద్,ఆగస్ట్18:** రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన మిగతా2లో...

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 76
Tuesday,august,19,2025
మంగళవారం,
ఆగష్టు 19, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 25 నుంచి జులై 15 వరకు శుభాంశు శుక్లా తన బృందంతో కలిసి 'ఐఎస్ఎస్' యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. దీని కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా ఆయన అమెరికాలో ఉన్నారు. ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. శుభాంశు అంతరిక్ష యాత్ర విజయవంతంపై లోక్‌సభలో ప్రత్యేకంగా చర్చించారు.

# జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ కాల్..

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతివ్వాలని కోరారు.వచ్చే నెల 9వ తేదీన ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది.ఎన్డీయే కూటమి ఎస్‌వీ రాధాకృష్ణన్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి కూడా నేడో రేపో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ఎన్డీయే భావిస్తోంది. ఈ క్రమంలోనే పోటీ లేకుండా చూసేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు విపక్ష నేతలకు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేసి మాట్లాడారు. వాళ్ల నుంచి సానుకూలంగా స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ కాల్ చేసి మద్దతు కోరారు. ఈ అంశంపై పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం చెబుతానని జగన్ బదులిచ్చినట్లు సమాచారం.

# ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సోమవారంనాడు కలుసుకున్నారు. ఎన్డీయే సమావేశాల్లో పాల్గొనేందుకు, పలువురు నేతలను కలుసుకునేందుకు రాధాకృష్ణన్ ఢిల్లీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఆయనకు నా అభినందనలు తెలియజేశాను. సుదీర్ఘ ప్రజా సేవ, అనుభవంతో ఆయన దేశ కీర్తిని పెంచారు.

# 2040 నాటికి చంద్రుడిపై అడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఆ యాత్రను చేపట్ట బోతున్నామని వెల్లడించారు. ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు- పేర్కొన్నారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుందన్నారు. 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014లో ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోదీ అంతరిక్ష సంస్కరణలను చేపట్టారన్నారు. లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ భారత వ్యోమగామి శుక్లా గురించి ప్రసంగిస్తున్న సమయంలో ప్రతిపక్షాలు బిహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ..నినాదాలు చేశారు. శుక్లాపై ప్రసంగం పూర్తికాక ముందే సభ నుంచి వాకౌట్ చేయడం గమనార్హం. ప్రతిపక్షాల తీరును ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. దేశం అభివృద్ధి చెందడం, ముందుకు వెళ్లడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే ఈ విధంగా ప్రవర్తిస్తారని..ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా శుక్లా ఘనతను ప్రశంసించారు. ఆయన అంతరిక్ష యాత్ర దేశానికి గర్వ కారణమని కొనియాడారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో(ఐఎస్ఎస్) ఆయన.. మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను నిర్వహించారన్నారు. సమావేశం మధ్యలో విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభల్లో ప్రతిపక్ష నేతలు అర్థవంతమైన ప్రశ్నలు అడిగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది కానీ ఇలా కాదని చురకలు అంటించారు. సభను మధ్యలో నిలిపివేసేలా నిరసనలు చేపట్టడం సరైన చర్య కాదన్నారు.

# ఓబులాపురం మైనింగ్ కేసు

## ● మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్,ఆగస్ట్18: మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీ-సులు జారీ చేసింది. ఓబులాపురం అక్రమ మైనింగ్ కేసులో వీరిద్దరిని నిర్దోషులుగా తేల్చుతూ నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబులాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు- సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు- జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబులాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు- అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మరోవైపు ఓబులాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఇటీ-వల బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు , ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది.

# ఇదో చెత్త సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తాంమని ఆయన తెలిపారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యంమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్ధార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు- మరొకరు ఉన్నట్లు- గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు- అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు- వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు- ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు- చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీ-ఆర్ సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు- ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

# అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

(మొదటి పేజీ తరువాయి)

సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చుని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి ఈనెల 20వ తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం నాడు అధికారులతో మంత్రి గారు సమీక్షించారు. అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్ పేట్, హయత్‌నగర్, వనస్థలిపురం నకు సంబంధించి కోహెడ్ లో, మహేశ్వరం, ఇబ్రహింపట్నం, శంషాబాద్‌కు సంబంధించి మహేశ్వరం మండలంలోని మంకాల్ లో, ఆర్వో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కీసర, శామీర్‌పేట్ కు సంబంధించి కండ్లకోయలో ఉప్పల్, నారపల్లి, కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరికి సంబంధించి బోడుప్పల్ లో బంజారాహిల్స్, ఎస్.ఆర్. నగర్, గొల్కొండకు సంబంధించి బంజారాహిల్స్‌లో, ఆజంపూరా, చార్మినార్, దూద్‌బౌలి సంబంధించి మలక్‌పేటలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మరో పదమూడు సబ్ రిజిస్టార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10వ తేదీ నుంచి దశల వారీగా జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖను తమ ప్రభుత్వం ఒక ఆదాయ వనరుగా చూడడం లేదని, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా ప్రజల సమయాన్ని ఎంతో ఆదాచేశామని , మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా ఈ- ఆధార్ విధానాన్ని తీసుకురాబోతున్నామని ఇప్పటికే ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలవుతుందని త్వరలో అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తామని వివరించారు.

# కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు

## 2027 నాటికి సాకారమయ్యేలా కృషి

## ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఆగస్ట్18: 2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'ఏఐ - లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - ఛాంపియన్స్కాటలిస్ట్స్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ- శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్ లో మూడ్రోజుల పాటు- నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్‌గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ-, ఏఐ యూనివర్సిటీ-, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు-లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ఎ÷-లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 76
Tuesday,august,19,2025
మంగళవారం,
ఆగష్టు 19, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం - జిల్లా కలెక్టర్




**తేదీ, ఆగస్టు, 18, 2025 - (నమస్తే భారత్ ప్రతినిధి) :** నిర్మల్:-పట్టణంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్దార్ పాపన్న గౌడ్ సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడని కలెక్టర్ అభిలాష్ అభినవ్, పేర్కొన్నారు. కుల, వర్గ భేదాలు లేకుండా సమానత్వాన్ని నమ్మిన పాపన్న గౌడ్ బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి విశేష కృషి చేశారని తెలిపారు. రైతుల హక్కుల కోసం పోరాడి, ప్రజల్లో ఆత్మగౌరవం, ధైర్యస్ఫూర్తి నింపారని, పాపన్న గౌడ్ పేరు నేటికీ సమానత్వం, పోరాటస్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, డిటిఓ సరోజ, గౌడ సంఘం నాయకులు ముష్కం రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# జిల్లాలో భారీ వర్షాలు - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్**



**తేదీ, ఆగస్టు, 18, 2025 - (నమస్తే భరత్ ప్రతినిధి) :** నిర్మల్: జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం లక్ష్మణచందా మండలం కనకాపూర్ గ్రామం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్, మాట్లాడుతూ, ఇటీవల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇళ్ల చుట్టూ చెత్త, నిల్వ నీరు ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇప్పటికే గ్రామంలో జ్వరాల బారిన పడిన వారి వివరాలు, అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులను గుర్తించి తగిన చికిత్స అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తహసీల్దార్ సరిత, ఎంపీడీవో రాధ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విజేత జూనియర్ కాలేజీలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం క్యాంపియన్

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.**

**విస్తృతంగా సభ్యత్వం తీసుకోవాలని విద్యార్థులకు పిలుపు**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 18:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అధ్యయనం పోరాటం నినాదాలతో 1970లో ఏర్పడి నిరంతరం విద్యార ంగ సమస్యలపై పోరా డుతూ సమస్యల పరిష్కారం అయ్యే వరకు నిలుస్తున్న ఏకైక సంఘం ఎస్ ఎఫ్ ఐఅని అన్నారు.. అందరికి సమాన మైన విద్యా అందించాలన్నారు విద్యా ర్థుల హక్కుల కోసం సామాజిక న్యాయం, మరియు ప్రగతిశీల భావజాలం కోసం నిరంతరం పోరాడుతున్నది అన్నారు. నిరంతరం విద్యార్థుల కోసం పోరాటాలు నిర్వహిస్తున్న ఎస్ ఎఫ్ ఐ సంఘంలో సభ్యులుగా చేరాలని పిలుపు నిచ్చారు. ఎస్ఎఫ్ఐ సభ్యత్వం అనేది విద్యార్థులను ఈ ఉద్యమంలో భాగం చేసే ఒక ముఖ్యమైన అడుగు, విద్యార్థులను సామాజిక, రాజకీయ చైతన్యం చేస్తుంది అన్నారు. ఎస్ఎఫ్ఐ సభ్యత్వం తీసుకోవడం అంటే కేవలం ఒక సంస్థలో చేరడం మాత్రమే కాదు, ఒక ఉద్యమంలో భాగమై, సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేయడం. ఈ మెంబర్‌షిప్ ద్వారా విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాడటమే కాకుండా, విద్యా వ్యాపారకరణ, కుల వివక్ష, ఆర్థిక అసమానతలు, మరియు మతతత్వం వంటి సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకుంటారు. ఎస్ఎఫ్ఐ సభ్యులు జాతీయ మరియు స్థానిక స్థాయిలో జరిగే ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటారు, ఇది వారి నాయకత్వ లక్షణాలను మరియు సామాజిక బాధ్యతను పెంపొందిస్తుంది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు ఆదిల్ మరి ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ సభ్యులు ప్రవీణ్ చరణ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్18:** రంగారె డ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ ంలో సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు గౌడ సం ఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హిం చడం జరిగిం ది.ఈ యొక్క కార్య క్రమా నికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి గారు హాజరై పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగి ంది. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం పోరాడిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు జనసమానత్వం కోసం బహుజనుల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటాన్ని అందరం స్మరించుకోవాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇస్నాతి శ్రీనివాస్,అల్లం అనిల్ కుమార్ గౌడ్, భానుచందర్ గౌడ్, రంగన్న గౌడ్, కుడుముల బాలరాజ్, అభిలాష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, భాగం మధు గౌడ్, తదితరులు ఉన్నారు.

# బీదల రక్షకుడు సర్దార్ సర్వాయి పాపన్న

**బహుజనుల పక్షపాతిగా ఉద్యమించిన మహానేత**
**మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్**
**షాద్ నగర్ లో ఘనంగా**
**సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు**
**షాద్ నగర్ లోని ఆయన విగ్రహానికి**
**పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ**
**ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు**




**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 18:** బహుజనుల వర్గానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న పేదల పక్షపాతిగా, బీదల రక్షకుడిగా నిలిచి బహుజనులను చైతన్యం వైపు మలిపిన గొప్ప మహనీయుడు అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కొనియాడారు. సోమవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న తెలంగాణలోనే మొదటి స్వతంత్ర సమరయోధుడిగా పేరుందారని, అనిచివేతకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టి పేద ప్రజల పక్షాన నిలిచారని గుర్తు చేశారు. పాపన్న పాలనలో కులం మతం అనే తేడా లేకుండా సమన్యాయంతో పనిచేశారని, ఆయన పనితీరు నేటితరం నాయకులకు, యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రాజరిక వ్యవస్థలో పేదల భూములకు రక్షకుడుగా నిలబడి, పన్నులను వ్యతిరేకించిన గొప్ప ఉద్యమకారుడని, ఇలాంటి నాయకుడు బహుజన కులంలో జన్మించడం బహుజనుల అందరికీ గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నక్కల వెంకటేష్ గౌడ్, జూపల్లి శంకర్, సుధీర్, ప్రేమ్ కుమార్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ మరియు గౌడ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది...

**భద్రాద్రి రాముని సాక్షిగా**
**చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం...**
**లక్ష మందితో జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల**
**గృహప్రవేశ మహోత్సవం..**
**బెండలంపాడు గ్రామంలోసీఎం రేవంత్ రెడ్డి**
**చేతుల మీదుగా 27 ఇళ్ల గృహప్రవేశం..**
**పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా**
**పేదలకు ఇళ్లు అందజేస్తున్న ప్రభుత్వం..**
**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**




**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు-18):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు మరియు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ....**

తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయింది అని అన్నారు. అయితే, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ శ్రావణ మాసం, 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యగా, వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుంది.గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించాం. ఈరోజు అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు. జిల్లాలో జరిగే ఈ మహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు పాల్గొంటారని అంచనా. కాబట్టి, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. 20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాను అని మంత్రి తెలిపారు . అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ మాట్లాడుతూ. . ఆగస్టు 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండలంపాడు చేరుకుని 2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటల నుంచి ప్రజాసభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. ఈ సందర్భంలో పోలీస్ బందోబస్తు, వీఐపీల ప్రోటోకాల్, ప్రజా రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై ఎస్పీ వివరాలు తెలియజేశారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ మొత్తం సమన్వయం చేపడతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే సమీపంలోని 30 కిలోమీటర్ల పరిధిలోని మండలాల నుండి ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల (SSGs) సభ్యుల రాకపోకలపై ప్రత్యేక మొబిలైజేషన్ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ప్రధాన శాఖలవారీగా తగిన ఏర్పాట్లు చేయాలని, బాధ్యతలు విభజించినట్లు కలెక్టర్ వివరించారు. రోడ్ల మరమ్మత్తులు, బురద తొలగింపు, పిచ్చి మొక్కల నివారణ, డోజర్ల వినియోగం, స్టోన్ డస్ట్ వేసే పనులు సమయానికి పూర్తిచేయాలని, వర్షాల వలన మళ్లీ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 19వ తేదీ సాయంత్రానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, ప్రజా సౌకర్యాలు, డయాస్ ఏర్పాటు, మీడియా కోసం ప్రత్యేక వేదిక, బారికేడింగ్, భద్రత వంటి అంశాలన్నీ విభాగాలవారీగా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున ఎక్సైజ్, సిపిఓ, పోలీసు అధికారులు సమగ్రంగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ , మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి గృహప్రవేశాలలో భాగస్వాములు కావడం గిరిజనుల పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమా ణాలను మెరుగుపరిచే దిశలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మంత్రి కలెక్టర్, ఎస్పీ మరియు శాసన సభ్యులతో కలిసి హెలిపాడ్ మరియు సభా ప్రాంగణం మరియు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో టీజీ ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.


# మార్వాడి గో బ్యాక్ - జీరో దందా అరికట్టుదాం

**తెలంగాణ బహుజనుల వ్యాపారలను రక్షించుకుందాం**
**ఇకపై నహీ చాలేగా మర్వాడి నయా దుకాణ్**
**20న రాష్ట్ర స్థాయి మార్వాడి గో బ్యాక్ కార్యచరణ మీటింగ్**
**విజయవంతం చేయండి**
**మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు జోగారావు**



**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 18) :** బి భద్రాద్రి కొత్తగూడెం,జిల్లా కేంద్రం, ఈరోజు ,రామాంజనేయ కాలనీలో ముఖ్యనాయకుల సమావేశంలో మాదిగ జే.ఏ. సి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు జోగారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన విద్యార్థి ఉద్యమ జే.ఏ.సి.చైర్మన్, తెలంగాణ రాష్ట్ర తొలి యస్.సి.కార్పొరేషన్ చైర్మన్, యస్.సి.వర్గీకరణసాధన జే.ఏ.సి. చైర్మన్ డా.పిడమర్తి రవి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేస్తూ జీరో దందా చేస్తున్న, ఆన్ లైన్ బిల్లులు ఇవ్వని,జి.యస్.టి.కట్టని, మరి ముఖ్యంగా తెలంగాణ నిరుద్యోగులకు కనీసం స్వీపర్ గా పెట్టుకోని, తెలంగాణలో బి.సి.లు చేస్తున్న చిన్న వ్యాపారలు లేకుండా చేస్తున్న, మా ఆర్య వైశ్యలు వ్యాపారన్ని గండి కొట్టి, నాన్యతలేని వస్తువులు అమ్ముతూ, తెలంగాణ సంపదను గుజ రాత్ కు తరలించు పోతున్న మర్యాడి, రాజస్తాన్ వ్యాపారం గో బ్యాక్ నినాదంతో, ఇక పై కొత్తగా షాప్ పీట్టి వ్యాపారం చేయవ ద్దు అని ఈ నెల 20న హైదరాబాద్ లోని బషీర్ బాగ్ లోని ప్రెస్ క్లబ్ లో జరుగు రాష్ట్ర స్థాయి కార్యాచరణ మీటింగ్ కు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోరుకొనే మేధావులు, సహచర ఉద్యమ నాయకు లు, నిరుద్యోగులు, విద్యార్థులు, మాదిగ జే.ఏ.సి. నాయకులు అధిక సంఖ్యలో పాలుగొని విజయవంతం చేయాలని మోదుగు జోగారావు పిలుపునిచ్చినారు.మార్వాడీలు,రాజస్తాన్ వ్యాపాలు తెలంగాణభాషతెలుగు మాట్లాడాలని ఈ సందర్భంగా కోరినారు.

# రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.




**తేదీ, ఆగస్టు, 18, 2025 ( నమస్తే భరత్ ప్రతినిధి):** నిర్మల్:-జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆయన హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాట్లాడుతూ, రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పత్తి, సోయా, వరి, మొక్కజొన్న వంటి పంటలకు ఆగస్టు నెలలో యూరియా అవసరం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రతిరోజూ యూరియా పంపిణీపై రిపోర్ట్ అందజేయాలని, ఎరువుల పంపిణీలో ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా విజిలెన్స్ మానిటరింగ్ కఠినంగా చేపట్టాలని మంత్రి ఆదేశించారు. యూరియా కొరత రాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో యూరియా కొరతలేదని, రైతులకు అవసరమైన ఎరువులు తగినంతగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డైవర్షన్ జరగకుండా బార్డర్ చెక్ పోస్టుల వద్ద పోలీస్, నిరంతరం పర్యవేక్షణ జరుగుతోందని చెప్పారు. రైతులకు ఎరువులు సులభంగా అందేలా షాపులను ఉదయం నుంచే తెరిచి ఉంచుతున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, సిపిఓ జీవరత్నం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 76
Tuesday,august,19,2025
మంగళవారం,
ఆగష్టు 19, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు..




**నమస్తే భారత్ ( ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 18) :** బి పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణం.సామాజిక, రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న గారి పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది. సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనాన్ని స్మరించుకుంటూ.. జోహార్ పాపన్న!

## సీఎం సభ ప్రాంగణ ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 18)**బి అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో ఈ నెల 21 నిర్వహించనున్న బహిరంగ సభ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు డిఎస్పీ అబ్దుల్ రహమాన్ పరిశీలించారు. సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్న ఈ బహిరంగ సభకు సుమారు 40వేలకు పైగా ప్రజలు, కార్యకర్తలు పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో వివిఐపి, విఐపి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజలు ఎటువంటి ఇబ్బంది లేకుండా కూర్చునేలా స్టాల్స్ ఏర్పాట్లతో పాటుగా, సీఎం రేవంత్ రెడ్డి సభ ప్రాంగణంలోకి చేరుకునేలా సభః వేదిక ఏర్పాటు చేస్తున్నట్టు వారు తెలిపారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అదికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 15 ఫిర్యాదులు



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం, నిర్వ హిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమా నికి 15 దరఖాస్తులు ఫిర్యాదులు అందా యి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ మరియు అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. జిల్లా అధికారులు ప్రజావాణికి అందరు. హాజరకావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.


## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన సీఎం రేవంత్ రెడ్డి





**హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ :** నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్18: హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్ర మంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో కాలనీ కి ప్రత్యామ్నాయ రోడ్డు సౌకర్యం



**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్:**గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పేట కొండారెడ్డి పల్లి చెరువు అలుగు పారడంతో చెరువు క్రింద ఉన్న కాల్వలు నిండుగా పారుతుండడంతో పట్టణంలోని 9 వార్డ్ పరిధిలోని లోతట్టు ప్రాంతమైన ప్రతిభ కాలేజీ బ్యాక్ సైడ్ కాలనీలో ఉన్న రహదారి మూసుకొని పోయి బ్రిడ్జి పై నుండి వర్షం నీరు ప్రమాదకరంగా పారడంతో కాలనీ వాసులకు నిన్నటి నుండి రాకపోకలు నిలిచి పోయాయి.ఈ విషయం కాలనీ వాసులు ఫోన్ ద్వారా నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాడంతో వారి సూచన మేరకు సోమవారం ఉదయం హుటాహుటిన జిల్లా నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బ్రహ్మానందరెడ్డి మరియు ఎమ్మెల్యే వ్యక్తిగత పిఏ చిట్టెం మాధవరెడ్డి లతోపాటు పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, సీనియర్ నాయకులు గందే చంద్రకాంత్, వెంకు గౌడ్ మున్సిపల్ అధికారులు మేనేజర్ ఎండి అజీమ్,శనిటరీ ఇన్స్పెక్టర్ చెన్న కేశవులు తదితరులు కలిసి కాలనీలో పర్యటించారు.లోతట్టు ప్రాంతాన్ని పరిశీలించారు.కాలనీ వాసుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.కాలనీవాసులకు రాకపోకలు కొనసాగించడానికి ప్రత్యాయంగా ఎస్సీ కాలనీ ద్వారా రోడ్డు యుద్ధప్రతిపదికన జెసిబితో చదును చేసి మట్టి వేయించి రోడ్డు పనులను చేపట్టారు.వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాటు చేస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు. బ్రిడ్జి పైనుండి నీరు పారడంతో ప్రజలు అటువైపు వెళ్లకుండా బ్యారేకేడ్లు ఏర్పాటు చేశారు.నారాయణపేట మున్సిపాలిటీ కి వచ్చిన 15 కోట్ల నిధులతో బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఫోన్ టీయుఎఫ్ఐడీసి అధికారులకు ఆదేశించారు.ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ఎక్కువ గా బయట తిరోగొద్దని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు.

## బెండలపాడు లో జరిగే ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారి సభకు హాజరు కాబోయే ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు అడ్డుకుంటాం ఉమ్మడి ఖమ్మం జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి కమిటీలి

**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 18):** బి చంద్రుగొండ మండలం పోకల గూడెం గ్రామం ప్రధాన సెంటర్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గుగులోతు మోహన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య కారణం 45 నియోజకవర్గాల లంబాడీల ఓటర్లు ప్రముఖ పాత్ర పోషించా యని అలాంటి లంబాడీలపై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయట్లేదని సీఎం రేవంత్ రెడ్డి గారిని ప్రశ్నిస్తున్నాం అదేవిధంగా లంబాడీల పై కాంగ్రెస్ పార్టీ వైఖరి పై రేపు జరగబోయే సభలో క్లారిటీ ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరుచున్నాము కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రముఖ పాత్ర పోషించినటువంటి లంబాడీలకు తమ క్యాబినెట్లో ఎందుకు తీసుకోవట్లేదని తీసుకోలేకపోవడానికి గల కారణాలను రేపు సభ లో స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాం భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఒక లంబాడి సామాజిక వర్గంపై దాడి చేస్తా ఉంటే గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారి కి కనిపించట్లేదా లేక కాంగ్రెస్ పార్టీ వైకిరిన కాంగ్రెస్ పార్టీ నే తెల్లం వెంకట్రావును



ఉసిగొలిపినట్టు మేము అనుకోవాల్సి వస్తది అని హెచ్చరిస్తా ఉన్నాం పై అంశాలపై స్పష్టతనిస్తూ ఈ క్రి క్రింది అంశాలపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని చేస్తామని హామీ ఇవ్వాలని కోరుచున్నాము

1. తండాల గ్రామపంచాయతీలను – రెవెన్యూ గ్రామ పంచాయతీ లుగా ఏర్పాటు చేయాలి, తండాల అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలి.
2. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన, కులగణనలో ST లంబాడి జనాభాను బహిర్గతం చెయ్యాలి.
3. ST లు సాగు చేస్తున్నా లావుణి, సీలింగ్,పోడు భూములకు శాశ్వతంగా పూర్తి హక్కులతో అసెంబ్లీ లో చట్టం చేసి పట్టాలు ఇవ్వాలి.
4. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చెయ్యాలి.
5. SC, ST టీ ప్రైడ్ ఇండస్ట్రియల్ అండ్ కామర్స్ అనే పథకం ద్వారా గిరిజన సోదరులకు వివిధ రకాల వాహనాల పై సబ్సిడీ ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు సబ్సిడీ విడుదల చెయ్యలేదు, నిలిపి వేసిన సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చెయ్యాలి.

బంజారా హిల్స్ లోని బంజారా భవన్ ను వెంటనే బంజారాల కార్యక్రమాలకు ఉచితంగా కేటాయించాలి.

## సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రజావాణి హాల్లో గల సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ కనబర్చిన పోరాట తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. దౌర్జన్యాలు, అణిచివేతలకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన ధీశాలి సర్వాయి పాపన్న మహరాజ్ అని గుర్తు చేశారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాచరిక వ్యవస్థ కొనసాగుతున్న ఆ రోజుల్లో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఓ సాధారణ వ్యక్తి కుల వృత్తిపై పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ అసామాన ధైర్య



సాహసాలతో పోరాటం చేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సర్వాయి పాపన్న తెగువను కొనియాడారు. నాటి మొఘల్ రాజుల దౌర్జన్యాలను ఎండగడుతూ వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకుని పన్నుల వ్యవస్థ లేని గొప్ప పరిపాలనను పాపన్న గౌడ్ అందించారని కొనియాడారు. గోల్కొండ కోటను సైతం పాలించడం సర్వాయి పాపన్న ధైర్య సాహసాలను చాటుతోందన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ మార్గదర్శకత్వం



ఎంతో అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఇంచార్జ్ అధికారి ఉమాపతి, డి. పి. ఆర్. ఓ. రషీద్, జడ్. పి. సి. ఈ. ఓ. శైలేష్, జిల్లా అధికారులు మరియు లక్ష్మణ్ గౌడ్ సెక్రెటరీ. శ్యాంసుందర్ గౌడ్ ఎక్స్ సెక్రెటరీ. ఎస్ వెంకటేష్ ఎక్స్ డైరెక్టర్. రవికుమార్ గౌడ్ భరత్ గౌడ్ ఆనంద్ గౌడ్ జి కృష్ణ గౌడ్ ఆనంద్ గౌడ్ సాక్షి విలేఖరి ఆనంద్ గౌడ్ క్రాంతి గౌడ్ ఎస్ శ్రీనివాస్ గౌడ్ డి మోహన్,బి దామోదర్ గౌడ్ పాల్గొన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

**గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి**

**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 18)** జిల్లాలో గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ https://policeportal.tspolice.gov.in నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని,ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు తెలిపారు.పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
గణేష్ ఉత్సవ కమిటీలు పాటించవలసిన నియమ నిబంధనలు: గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే. ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.




?? నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని మరియు సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో మరియు శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదు. మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలి. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక మరియు నీటిని అందుబాటులో ఉంచుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యంసేవించడం,పేకాట ఆడటం,అసభ్యకరమైన నృత్యాలు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం.మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసు కోవాలి,విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడద ని,ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా ఙఖుశ్రీ 100 నంబర్ను సం ప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు సూచించారు.

## వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ :: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 18)** శ్రీ సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ గారి జయంతిని పురస్కరించుకొని శ్రీయుత అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ గారి ఆద్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఐ.డి.ఒ.సి. భద్రాద్రి కొత్తగూడెం నందు ఉ?11100 ని?లకు కార్యక్రమము ఏర్పాటు చేసినారు.శ్రీ సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ గారి చిత్రపటమునకు పూల మాలను వేసి కార్యక్రమమును ప్రారంభించినారు, తదుపరి శ్రీ సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ గారి జీవిత చరిత్ర మన పిల్లల, భావితరాల వారికి తెలియజేయాలని కులవృత్తిని ప్రోత్సహకరం గా సాగే సూచనలు చేయడం జరిగినది. ప్రభుత్వం అందించే ఫలాలను గ్రామ స్థాయి వరకు సమాచారం అందించాలని తెలియజేసినారు. ఈ కార్యాక్రమంలో శ్రీ పారిక కారాంచంద్ గారు, ఆబ్కారి శాఖ, శ్రీ కొక్కిరేణి గౌతమ్, ఆబ్కారి శాఖ ఎస్.ఐ., గారు, శ్రీమతి ఎం. సరిత, ఆబ్కారి శాఖ ఎస్.ఐ., గారు, శ్రీ బండి రాజుగౌడ్ గారు, శ్రీ ఎల్. రాజయ్య గౌడ్ గారు, శ్రీ మోహన్ గౌడ్ గారు, శ్రీ బండి ప్రసాద్ గౌడ్ గారు, శ్రీ బత్తుల సురేష్ గౌడ్ గారు, శ్రీ జి. శ్రీనివాస్ గౌడ్ గారు, శ్రీ మావర్ల శ్రీనివాస్ గౌడ్ గారు, శ్రీ పాసిని వెంకన్నగౌడ్ గారు, మరియు శ్రీమతి ఇ. ఇందిర, కన్వీనర్ / జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, కార్యాలయ మరియు అబ్కారి శాఖ సిబ్బంది కార్యాక్రమంలో పాల్గొన్నారు. తదుపరి పలువురు గౌడ సంఘ నాయకులు ప్రపంగించినారు, కార్యాక్రమము జయప్రదముగా జరిగినదని తెలియచేస్తున్నాము.ఇట్టి సమాచారమును అన్ని దినపత్రికలలో ప్రచరించవలసినదిగా కోరనైనది.2.2005 ఇందిరా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ( గతుల అభివృద్ధి అధికారి (పూ.అ.ధ.)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

# స్ట్రక్చర్ ట్రైనింగ్ ఫర్ ఫ్రంట్ లైన్ సూపర్వైజర్స్ కార్యక్రమమును కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఎంవిటీసీ నందు ప్రారంభించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు..






**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 18)** కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఎంవిటీసీ నందు ప్రతి సంవత్సరకు ఒక్కరి నిర్వహించే స్ట్రక్చర్ ట్రైనింగ్ ఫర్ ఫ్రంట్ లైన్ సూపర్వైజర్స్ కార్యక్రమమును కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ కార్యక్రమము తేదీ.18.08.2025 నుండి 30.08.2025 (12 రోజులు) వరకు జరుగునని ఫ్రంట్ లైన్ సూపర్వైజర్స్ ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని సున్న ఆక్సిడెంట్ (ఎటువంటి ఆక్సిడెంట్ లేకుండా) కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తిని రక్షణతో బొగ్గు ఉత్పత్తి చేసి, రవాణాకు సహకరించవలసిందిగా ఆదేశించడం జరిగింది. మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిలో 103% శాతంతో బొగ్గు ఉత్పత్తిని సాధించడం జరిగిందని అందుకు ప్రధాన పాత్రను పోషిస్తూ, సహకరించిన ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ (మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్) వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఇదే స్ఫూర్తితో మిగిలిన నెలలలో కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన ఉత్పత్తిని రక్షణతో పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.మరి ముఖ్యంగా ఫ్రంట్ లైన్ సూపర్వైజర్స్‌కు SOP (సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్)/ COP (కోడ్ ఒఫ్ ప్రాక్టీస్) లను తప్పక పాటించాలని మరియు వారి దగ్గర పనిచేసే ప్రతి ఉద్యోగికి తెలియజేస్తూ, SOP/COP (రక్షణ సూత్రాలను) తప్పక పాటించేలా చర్యలు తీసుకుంటూ ఎటువంటి ఆక్సిడెంట్ జరుగకుండా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాకు సహకరించవలసిందిగా హాజరైన సూపర్వైజర్స్ ఆదేశిస్తూ, మీ దగ్గర పనిచేసే ప్రతి ఉద్యోగికి ఈ విషయాన్నితెలిసేలా, తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం గారితో పాటు ఎస్.ఓ. టు జి.యం జీ.వి. కోటిరెడ్డి, కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి వైస్ ప్రెసిడెంట్ కే. రాములు, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, డిజిఎం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ ఐ.వి.ఎస్.బి లక్ష్మణ మూర్తి, ఎం.వి.టి.సి మేనేజర్ జి.లక్ష్మణ్ ఎం.వి.టి.సి స్టాఫ్ మరియు శిక్షణకు వచ్చిన సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.**








**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 06 మంది ఫిర్యాదుదారులు నేరుగా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ ఐఆర్ నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి తెలిపారు. భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.ప్రజలకు పోలీస్ శాఖను మరింత చెరువ చేయడమే లక్ష్యంగా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ఫిర్యాదులను ఆన్లైన్లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పి తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# ప్రజా ప్రదేశాల్లో అధిక శబ్ద పరికరాలు(డిజే) వినియోగంపై నిషేధం ఉల్లంఘన చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్



**తేదీ, 18. 08. 2025, ( నమస్తే భరత్ ప్రతినిధి ):**నిర్మల్ జిల్లా పరిధిలో డిజేలు (హై వాల్యూం మిక్సర్లు), లౌడ్ స్పీకర్లు, సౌండ్ యాంప్లిఫైయర్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ వంటి అధిక శబ్ద పరికరాలను ప్రజా ప్రదేశాలలో వినియోగించడం పై జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.జిల్లాలోని కొన్ని వాణిజ్య సంస్థలు ఇటువంటి పరికరాలను తయారు చేస్తూ కిరాయికి ఇవ్వటం వల్ల ప్రజలకు అసౌకర్యం, చిరాకు కలిగించడం తో పాటు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి.చట్టపర నిబంధనల ప్రకారం:పగటి వేళల్లో (ఉ. 6:00 - రా. 10:00) నివాస ప్రాంతంలో 55 డెసిబెల్స్, వాణిజ్య ప్రాంతంలో 65 డెసిబెల్స్ శబ్ద పరిమితి మాత్రమే అనుమతించబడింది.రాత్రి 10:00 గంటల నుండి ఉదయం 6:00 గంటల వరకు డిజేలు, లౌడ్ స్పీకర్లు, సౌండ్ యాంప్లిఫైయర్లు వాడరాదు.సైలెంట్ జోన్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ లౌడ్ స్పీకర్లు, డిజేలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ వినియోగించరాదు.ఎవరైనా లౌడ్ స్పీకర్లు లేదా డిజేలను వాడాలనుకుంటే సంబంధిత సబ్ డివిజన్ పోలీస్ అధికారి (SDPO) నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలి. ఉల్లంఘన చేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయి. నిర్మల్ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ అధికారులకు (SHOs) ఈ ఆదేశాలను అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.నిర్మల్ జిల్లా పోలీసులు ప్రజలను విజ్ఞప్తి చేస్తూ తగు సూచనలు..శబ్ద కాలుష్యం నియంత్రణలో భాగస్వాములై సహకరించండి.చట్టం విరుద్ధంగా అధిక శబ్ద పరికరాలను వాడవద్దు.ఉల్లంఘన చేస్తే కఠిన చర్యలు తప్పవు. అని విజ్ఞప్తి చేశారు. పక్క రాష్ట్రాల నుండి ఇవి తీసుకువచ్చి వాడుతున్నట్లయితే 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలి అని కోరారు.

# అత్యంత వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం





**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 18)** సత్తుపల్లి పి.వి.ఎన్ సింగరేణి కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో బ్రహ్మశ్రీ రవికుమార్ అయ్యగారు ఆధ్వర్యంలో కాళ్లకూరి విరాట్ ఆచార్య గారి బ్రహ్మత్వంలో ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవోపేతంగా , శాస్త్రముక్తంగా నిర్వహించారు. అంత్యంత సుందరంగా నిర్మించిన ఆలయంలో వేద మంత్రోశ్చరణలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కాలనీ కుటుంబ సభ్యులు , సింగరేణి అధికారులు , ప్రజా ప్రతినిధులు , యూనియన్ ప్రతినిధులు పాల్గొని పోచమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేదమంత్రాలతో కాలనీలో ఆడపడుచులు , సోదర సోదరీమణులు అందరితో కుంకుమార్చన నిర్వహించారు. పోచమ్మ తల్లి అమ్మవారి విగ్రహ దాత వస్త్రాదుల రామచందర్ కనక తార దంపతులు పోచమ్మ తల్లి అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. కాలనీలో కుటుంబ సభ్యుల బంధుమిత్రులతో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ , ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు , సత్తుపల్లి ప్రజా ప్రతినిధులు , ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ , బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ , నాగ ప్రకాష్ సీతారామరాజు , ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు , కోటి , రత్నకుమార్ , భాను కమల్ , యూనియన్ నాయకులు తిరుమలరావు , నరేందర్ , సందీప్ , మురళి , సదానందం , మున్వర్ ఖాన్ , కొప్పుల కుమార్ , సాయి ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట వ్యాప్తంగా ఘనంగా “సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్” 375వ జయంతి వేడుకలు





**షాద్ నగర్(నమస్తే భారత్) ఆగస్టు 18:**తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా “సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్” జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. వివిధ జిల్లాల్లో ప్రజలు, సంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి గౌరవం తెలియజేశారు. ఈ సందర్భంగా రాయికల్ బీజేపీ అధ్యక్షులు ఎస్. రాఘవేందర్ గౌడ్ ఆయన మాట్లాడుతూ – “సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్” సాధారణ గౌడ్ కుటుంబంలో పుట్టినా, అసాధారణ ధైర్యంతో మొఘల్ పాలకులకు సవాలు విసిరిన వీర యోధుడు. ఆయన నిర్మించిన గనపవరం కోట ఆయన శౌర్యానికి నిదర్శనం. ప్రజల కోసం, పేదల కోసం, సామాజిక న్యాయం కోసం తన ప్రాణాలను సైతం అర్పించారు. ఆయన ఆత్మస్ఫూర్తి నేటికీ తెలుగు ప్రజల రక్తంలో ప్రవహిస్తోంది” అని తెలిపారు.అదే విధంగా ఆయన పేర్కొంటూ – “ఇలాంటి వీరుల జయంతులు మనకు కేవలం జ్ఞాపకార్థమే కాకుండా, పోరాట స్ఫూర్తిని కలిగించే రోజు అని. తెలంగాణలో ప్రతి తరానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక ప్రేరణ” అని అన్నారు.ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని, పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.జననం– నేపథ్యం: తెలంగాణ చరిత్రలో అమర వీరుడిగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 1650వ సంవత్సరం ఆగస్టు 18న తండ్రి నాసగోని ధర్మన్న గౌడ్ (గ్రామస్తులు ధర్మన్నదొరగా గౌరవించేవారు)తల్లి సర్వమ్మ లకు జన్మించారు. పుట్టిన ఊరు ప్రస్తుతం జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామము, మన రాష్ట్రం తెలంగాణ ఆ సమయంలో గోల్కొండ ముస్లింపాలన అధినంలో ఉండేది. కోటల నిర్మాణం – స్వతంత్ర పాలన:ప్రజల మద్దతుతో పాపన్న స్వయంగా కోటలను నిర్మించి స్వరాజ్యాన్ని ఏర్పరచుకున్నారు. సేపల్లి, ఖిల్లా గనపవరంలాంటి కోటల ద్వారా ఆయన బలమైన స్థావరాలు ఏర్పరచుకున్నారు. ఆయన స్వతంత్ర పాలనలో ప్రజలకు న్యాయం, భద్రత, సమానత్వం లభించింది. మొఘల్ శక్తులకు సవాలు:అప్పుడు శక్తివంతమైన మొఘల్ సేనకు, స్థానిక జమీందార్లకు పాపన్న గట్టి సవాలు విసిరారు. పాపన్న గౌడ్ సాధారణ గౌడ సమాజం నుంచి వచ్చినప్పటికీ, ధైర్యం, వ్యూహం, ప్రజా శక్తితో పెద్ద సామ్రాజ్యాలకే ఎదురుదెబ్బ ఇచ్చారు.అమరత్వం:అనేక దాడుల తర్వాత మొఘల్ సేన చేతికి చిక్కిన పాపన్నను 1710 ప్రాంతంలో శిక్షించారు. కానీ ఆయన పోరాటం తెలుగు గుండెల్లో శాశ్వతంగా నిలిచింది. సామాజిక న్యాయం కోసం, సామాన్య ప్రజల కోసం స్వరాజ్యం సాధించాలన్న సంకల్పం తరతరాలకు ప్రేరణగా మారిందన్నారు.

# మేడారం , జంపన్నవాగు , తుమ్మల వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి డా. దనసరి అనసూయ సీతక్క మరో రెండు మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు ఉన్నందున ములుగు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



తేదీ 18.08.2025 సోమవారం అనగా ఈరోజున తాడ్వాయి మండలం మేడారం జంపన్నవాగు మరియు ఊరట్టం తూముల వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించిన రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మరో రెండు మూడు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు ఉన్నందున ములుగు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇల్లును వదిలేసి దగ్గరలో ఉన్న సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అన్నారు. రైతులు , ప్రజలు , చాపల వేటకు వెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఏ ఇబ్బందీ అయిన స్థానిక మండల అధికారులకు , కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ స్థానిక ఎమ్మార్వో , మండల అధికారులు , తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సర్ ఖాన్ , సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ , మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్ , మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , గ్రామ సెక్రటరీ , గ్రామ కమిటీ అధ్యక్షులు కోటే నరసింహులు , యువజన నాయకులు గంట సాయి రెడ్డి , చర్ప నేతాజీ , గజ్జల నరేందర్ , జిల్లా , మండల. నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు సీఎం శంకుస్థాపన చేయడం పట్ల హర్షం. గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్



**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్ :**ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు సీ.ఎం రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేయడం పట్ల గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బహుజనుల కోసం మొఘలులతో పోరాటం చేసిన యోధుడు సర్వాయి పాపన్న అని,ఆయన ఖిలాషాపురం లో నిర్మించిన కోటను సంరక్షించి పర్యాటక క్షేత్రంగా చేయాలని ముఖ్యమంత్రి సూచించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.20 సంవత్సరాలుగా నిరంతరం పాపన్న చరిత్రను తెలియజేయడానికి ప్రభుత్వాలను తాము ఎన్నో సందర్భాల్లో కలవడం సర్దార్ పాపన్న జయంతి,వర్ధంతిలను అధికారికంగ నిర్వహించాలని విన్నవించడం,అది ప్రభుత్వం అంగీకరించడం అభినందనీయమన్నారు.ప్రస్తుతమున్న డిమాండ్ జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జిల్లాగా ప్రకటిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పొందుపరిచిందని అట్టి విషయాన్ని ప్రస్తుతం ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేస్తున్నామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన స్ఫూర్తితోనే సర్దార్ సర్వాయి పాపన్న గారి స్ఫూర్తి కేంద్రం కూడా ఏర్పాటు చేస్తూ,పాపన్న గౌడ్ 365 సంవత్సరాల క్రితం మొఘల్ చక్రవర్తిని గడగడలాడించి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన చరిత్రను,పోరాట స్ఫూర్తిని వెలుగులోకి తీసుకురావడానికి పాఠశాల పాఠ్యపుస్తకాల్లో పూర్తిస్థాయిలో పొందుపరిచి విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించాలని అదేవిధంగా ఆయన జయంతి,వర్ధంతిలకు ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# నిర్మల్ పోలీస్ మీ పోలీస్

**గణేష్ మండపాల నిర్వాహకులు నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి**
**గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసు అనుమతి కోసం అప్లై చేసుకోవాలి**




**తేదీ, 18. 08. 2025, ( నమస్తే భరత్ ప్రతినిధి):** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల ఐపీఎస్ సూచనలు:గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని నిర్మల్ జిల్లా పరిధిలో గణేష్ మండపాలు సజావుగా, శాంతియుతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున ఎస్పీ మండపాల నిర్వాహకులకు పలు సూచనలు జారీ చేశారు.పోలీసు అనుమతి కోసం రిజిస్ట్రేషన్ తప్పనిసరి...ప్రతి గణేష్ మండప నిర్వాహకులు పోలీసు అనుమతి కోసం తప్పనిసరిగా అప్లై చేసుకోవాలి.గణేష్ ప్రతిమ ఎత్తు, మండపం ప్రదేశం, నిమజ్జనం తేదీ, నిమజ్జనం ప్రదేశం వంటి వివరాలతో తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. https://policeportal. tspolice. gov.in/index.htm రిజిస్ట్రేషన్ అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు ఆన్‌లైన్‌లో అనుమతులు జారీ చేస్తారు .అనుమతి పత్రం, QR కోడ్, పోలీస్ సూచనలు మండపం వద్ద తప్పనిసరిగా ప్రదర్శించాలి. భద్రతా చర్యలు విద్యుత్ కనెక్షన్ విద్యుత్ శాఖ అనుమతితో మాత్రమే తీసుకోవాలి.నాణ్యత గల వైర్లు వాడి షార్ట్‌సర్క్యూట్‌కి అవకాశం లేకుండా చూడాలి.మండపం వద్ద ఫ్లెక్సీలలో కమిటీ సభ్యుల పేర్లు, బాధ్యత వహించే వారి ఫోన్ నంబర్లు తప్పనిసరిగా ఉంచాలి.నిమజ్జన సమయంలో ప్రతి ప్రతిమకు కనీసం 5 మంది బాధ్యత వహించే సభ్యులు ఉండాలి.శబ్ద కాలుష్యం నివారణలో భాగంగా కేవలం రెండు స్పీకర్లు మాత్రమే ఉపయోగించాలి.వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా శబ్ద పరికరాలు పరిమితంగా వాడాలి.మండపంలో ప్రతిరోజు 24 గంటలు ఒక వాలంటీర్ తప్పనిసరిగా ఉండాలి.అగ్ని ప్రమాద నివారణ చర్యగా నీటి బకెట్లు, ఇసుక బస్తాలు తప్పనిసరిగా ఉంచాలి.నిషేధిత కార్యకలాపాలు మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు, అసభ్యకర నృత్యాలు, ఇతర మతాలను కించపరిచే ప్రసంగాలు లేదా పాటలు పూర్తిగా నిషేధం మండపం వద్ద పోలీస్ తనిఖీల కోసం పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచాలి.సందేహాస్పద అంశాలపై అప్రమత్తత అనుమానాస్పద బ్యాగులు, సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనపడితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి.నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ తరపున అన్ని గణేష్ మండప నిర్వాహకులు పై సూచనలు పాటించి, గణేష్ నవరాత్రులు శాంతియుతంగా జరగడానికి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేస్తున్నారు.


# ఓపెన్ కరాటే చాంపియన్షిప్ లో అనంతారం ఆదర్శ పాఠశాల విద్యార్థినులకు 9 పతకాలు



**నమస్తే భారత్ కురవి :** 4 వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో అనంతారం ఆదర్శ పాఠశాల విద్యార్థినులకు పతకాలు. ఇటీవల జనగామ జిల్లాలో జరిగిన 4 వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్షిప్ లో అనంతారం ఆదర్శ పాఠశాల విద్యార్థినులకు 9 పతకాలు సాధించి మహబూబాబాద్ జిల్లా ఓవరాల్ చాంపియన్షిప్ రావడంలో కీలక పాత్ర పోషించడం జరిగింది అని ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థినులు. బంగారు పతకాలు. 1. పి. కీర్తన. 2. యం. విష్ణవి 3. యం డి రూబిన. 4. బి. నిహారిక 5. వి. రిశ్విత 6. ఏ. దీపా 7. ఈ పావనిరజిత పతకం 8.టీ . గీత 9. వి. భార్గవి సాధించారు అని ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు తెలిపారు. వివిధ పతకాలు సాధించి మహబూబాబాద్ జిల్లాకి ఓవర్ అల్ చాంపియన్షిప్ రావడానికి కృషి చేసిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు, పీడీ కె ఎస్ వర్మ కోచ్ జావిద్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్

**బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం**
**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్**



**తేదీ, 18. 08. 2025, ( నమస్తే భరత్ ప్రతినిధి):**సోమవారం నిర్మల్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. .ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు.బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# బీసి కమిషన్ ను కలిసిన ముదిరాజ్ నాయకులు




**నమస్తే భారత్ / కొడంగల్ :** ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ముదిరాజ్ కులాన్ని బీసీ డీ గ్రూపు నుండి బీసీ ఏ గ్రూపులోకి మార్చడం కోసం జీవో 15 అమలు చేయాలని కోడంగల్ నియోజకవర్గ ముదిరాజ్ నాయకులు సోమవారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, కమిషన్ మెంబర్ రాపోలు జయప్రకాష్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న కులాల్లోకెల్లా ముదిరాజ్ లు అత్యధిక జనాభా ఉండి ఆర్థికంగా, సామజికంగా, వెనకబడి ఉన్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని ముదిరాజ్ కులాన్ని బీసీ డి నుండి బీసీ డి లోకి మార్చేందుకు ముఖ్యమంత్రి సిద్దంగా ఉన్నారని, బీసీ కమిషన్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోని ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వాలని కమిషన్ ముందు ముదిరాజ్ నాయకులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ,కొడంగల్ నియోజకవర్గ ముదిరాజ్ నాయకులు,జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వేణుగోపాల్, వెంకటయ్య, నర్సప్ప, బాలయ్య, సత్యపాల్,వెంకటయ్య,పోల్కంపల్లి మధుసూదన్, ఏబీఎన్ హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి పాటు పడతా : తాళ్ల విఘ్నేశ్వరుడు

**అంగరంగ వైభవంగా ఆచంట వేమవరం సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం**
**ముఖ్యఅతిథిగా పితాని వెంకట్**



**నమస్తే భారత్, పోడూరు, ఆగస్టు -18 :** ఆచంట మండలం ఆచంట వేమవరం లో కొలువైయున్న శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు యువ నాయకుడు పితాని వెంకట్ హాజరయ్యారు. నూతన కమిటీ చైర్మన్ గా తాళ్ల విఘ్నేశ్వరుడు ట్రస్ట్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**హెూమాలు, ప్రత్యేక పూజలు, అఖండ అన్న సమారాధన**



**నమస్తే భారత్, పోడూరు, ఆగస్టు -18:**పోడూరు మండలం పోడూరు శివారు పూజారి వారి గరువు సమీపంలో రజికపేట వద్ద వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం ఏడవ వార్షికోత్సవ మహెూత్సవం పురస్కరించుకుని ఏకాదశి మంగళవారం హెూమాలు, కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని ఆలయ చైర్మన్ యండమూరి దొరబాబు తెలిపారు. భక్తుల ఆధ్వర్యంలో అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నామని దొరబాబు తెలిపారు. పోడూరు పరిసర గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని, అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని దొరబాబు విజ్ఞప్తి చేశారు.

# మురుగు కాలువలో మృత దేహం కలకలం

**మైలార్ దేవులపల్లి పల్లి లో ఘటన**



**నమస్తే భరత్, రాజేంద్రనగర్, ఆగస్ట్ 18.** మురుగు కాలువలో మృత దేహం కలకలం సృష్టించిన సంఘటన మైలార్ దేవుల పల్లి లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం మైలార్ దేవులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దుర్గా నగర్ చౌరస్తా వరద నీటి కాలువలో గుర్తు తెలియని మృత దేహం లభ్యం ఐయ్యింది. మృత దేహాన్ని చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడం తో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్నివెలికి తీసి పోస్ట్ మార్టన్ నిమిత్తం ఉస్మానియా మార్చురి కి తరలించారు.కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఆ మృతదేహం ఎవరిది.? హత్మ హత్య నా లేదా ప్రమాద వేశాత్తు జరిగిందా అనేది పోలిసుల ధర్యాప్తు లో తెలనుంది.

# భారీ వర్షాల నష్టంపై నివేదికలు సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**తేదీ, ఆగస్టు, 18, 2025 - ( నమస్తే భరత్ ప్రతినిధి)** :నిర్మల్:– జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టంపై విభాగాలవారీగా పూర్తి స్థాయి నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యటన నేపథ్యంలో భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్, మాట్లాడుతూ, జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు, వంతెనలు, పంటలు, నివాస గృహాలు దెబ్బతిన్న ప్రాంతాలను తక్షణం సర్వే చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. రైతులు, ప్రజలకు




ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. రహదారులు, వంతెనలు, దెబ్బతిన్న చోట్ల వెంటనే మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. వైద్య శాఖ అధికారులు ఫీవర్ సర్వే నిర్వహించి అవసరమైన చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజక వర్గాల వారీగా వ్యవసాయ శాఖ అధికారులు పంటల నష్టంపై సమగ్ర వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని ఆమె ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగించాలని, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జెడ్పీ సీఈఓ గోవిందు, సిపిఓ జీవరత్నం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఉద్యాన వన శాఖ అధికారి రమణ, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డా. రాజేందర్, ఇంజనీరింగ్, మున్సిపల్, ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా లో పర్యటిస్తారు

**నిర్మల్:- తేదీ, ఆగస్టు 18, 2025-( నమస్తే భరత్ ప్రతినిధి ):**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటు నిర్మల్, ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తారు.19-08-2025 (మంగళవారం) ఉదయం 10:00 గంటలకు: నిర్మల్ జిల్లాకు చేరుకుంటారు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు: నిర్మల్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన.ఐడిఓసీ నిర్మల్‌లో వరదలపై సమీక్షా సమావేశం.మధ్యాహ్నం 1:00 గంటలకు: నిర్మల్ నుండి ఆదిలాబాద్ జిల్లా బయలుదేరుతారు మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 6:00 వరకు:ఆదిలాబాద్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన.ఆదిలాబాద్‌లో వరదలపై సమీక్షా సమావేశం.సాయంత్రం 6:30 గంటలకు: ఆదిలాబాద్ నుండి కుమ్రం భీం – ఆసిఫాబాద్ జిల్లా బయలుదేరుతారు 20-08-2025 (బుధవారం)ఉదయం 8:40 నుండి మధ్యాహ్నం 1:00 వరకు:ఆసిఫాబాద్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన.ఐడీఓసీ (ఆసిఫాబాద్) వరదలపై సమీక్షా సమావేశం. మధ్యాహ్నం 2:00 గంటలకు: ఆసిఫాబాద్ నుండి హైదరాబాద్ బయలుదేరుతారు. ఈ పర్యటనలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యక్ష పరిశీలన చేసి, పరిస్థితులపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహిస్తారు.

# వినాయక చవితి ప్రశాంతత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి

**గణేష్ మండపాలకు జియో ట్యాగింగ్**
**గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్లైన్ అనుమతులు తప్పనిసరి**
**కురుస్తున్న వర్షాలకు తగిన జాగ్రత్తలను పాటించాలి**
**షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ**












**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 18:**వినాయక చవితి సందర్భంగా ప్రజలు ప్రశాంతత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ అన్నారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్లో పోలీస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గణేష్ మండప నిర్వాహకులు ఆన్లైన్ అనుమతులు తప్పకుండా తీసుకోవాలని గణేష్ మండపాలకు జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందన్నారు. కురుస్తున్న వర్షాలకు మండపాల వద్ద తగిన జాగ్రత్తలను పాటించాలని సూచించారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా అనుమానస్పదంగా ఎవరైనా ఉంటే వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి అధికారులు అందుబాటులో ఉంటూ అన్ని ఏర్పాట్లు చేయనున్నారని వివరించారు.పట్టణ సీఐ విజయకుమార్, కమిషనర్ సునీత, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకుడు బండారి రమేష్, ఉత్సవ కమిటీ నాయకుడు అందె బాబయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, విద్యుత్ శాఖ ఏడి సత్యనారాయణ, ఎంవీఐ వాసు, ఫైర్ స్టేషన్ అధికారి జగన్, న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, ముస్లిం నాయకులు మాట్లాడుతూ షాద్ నగర్ పట్టణంలో పర్వదినాలన్నిటిని హిందూ ముస్లింలు సోదర భావంతో జరుపుకుంటున్నారని అన్నారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత మండప నిర్వాహకుల పైన ఉంటుందన్నారు. అదేవిధంగా గణేష్ మండపాల వద్ద శుభ్రతను పాటించాలని కోరారు. మండపాల వద్ద ఫైర్ సిలిండర్లతో పాటు నీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్దలతో నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అంతయ్య, మురళి, రాములు, గౌస్, ఇబ్రహీం, హరిభూషణ్, వెంకటేష్, వంశీ, యువకులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : చైర్మన్ శ్రీనివాస్

**సర్వేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారం**
**ముఖ్యఅతిథిగా హాజరైన ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్**



**నమస్తే భారత్, పోడూరు, ఆగస్టు -18 :** శ్రీ సర్వేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని దేవస్థానం నూతన కమిటీ చైర్మన్ చిలుకూరి శ్రీనివాస్ అన్నారు. ఆచంట మండలం కొడమంచిలిలో సోమవారం శ్రీ సర్వేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి ప్రమాణ స్వీకారం మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ హాజరయ్యారు. నూతన కమిటీ చైర్మన్ గా చిలుకూరి శ్రీనివాస్ ట్రస్ట్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు మన్నే సత్యనారాయణ బాబు ,టి.డి.పి గ్రామా అధ్యక్షు లు చిలుకూరి శ్రీనివాస్ , సీనియర్ నాయ కులు చిలుకూరి పట్టాభ రామయ్య, కొడమంచిలి నీటి సంఘ అధ్యక్షులు నెక్కంటి రామకిష్ణ ,రైతు సంఘ అధ్యక్షులు నెక్కంటి భోగ శ్రీనివాసరావు, జనసేన నాయకులు తిర్దాల రాజేష్,టి.డి.పి నాయకులు బాలం వెంకటరమణ ,మన్నే తేజ, ప్రచార కార్య దర్శి రాపాక ఆనంద రావు , కూటమి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివి

**పెద్దగోల్కొండలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు**
**ఘనంగా నివాళులర్పించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనే గౌని శ్రీకాంత్ గౌడ్**



**నమస్తే భరత్ , రాజేంద్రనగర్, ఆగస్ట్ 18.** మండల పరిధి లోని పెద్దగోల్కొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ మండల పరిధి లోని పెద్ద గోల్కొండ గ్రామం లో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ –బడుగు, బలహీన వర్గాలను ఏకతా చాటుతూ తనకున్న కొద్దిపాటి సైన్యంతో, ఆయుధసంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి, బహుజనులకు రాజ్యాధి కారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యాదయ్య గౌడ్, శ్రీశైలం గౌడ్, వెంకటయ్య గౌడ్, నరసింహ గౌడ్, కుమార్ గౌడ్, సాత్విక్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులకు నమ్మకద్రోహం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






**పెంచుతామన్న పెన్షన్ ముఖ్యమంత్రి పెంచరు, ప్రతిపక్షం అడుగరు ..?**
**కాబట్టే పేద వర్గాల బిడ్డగా పెన్షన్ కోసం కొట్లాడుతున్నాను.**
**రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయడం చేతకాకపోతే రాజీనామా చెయ్..**
**కాళ్లులేనొల్ల, చేతులు లేనోళ్ల, కండ్లు లేనోళ్ల పెన్షన్ పైసలను ఎగగొట్టి రేవంత్ సర్కార్ దగా చేసింది.**
**సెప్టెంబర్ 09 డెడ్ లైన్.. 9 లోపు గనక పెన్షన్ పెంచాలీ లేనిచో**
**లక్షలాది మందితో పరేడ్ గ్రౌండ్లో పెన్షన్ దారుల మహాగర్జన నిర్వహిస్తాం.**
**పెరేడ్ గ్రౌండ్ సభకు సిద్ధం కండి.. పెన్షన్ ఎలా పెరుగదో చూసుకుందాం.**
**శంషాబాద్ లో పెన్షన్ దారుల సమావేశం లో ఎం ఆర్ పి ఎస్ నాయకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ**

**నమస్తే భరత్, రాజేంద్రనగర్, ఆగస్టు 18.** ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు వి ఎచ్ పి నాయకులు హనుమంత్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 కు, వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ 2016 నుండి 4000 వరకు, కండరాల క్షీనత రోగులకు, ఇతర తీవ్రమైన రోగులకు 15000 కి ఆంధ్రప్రదేశ్ లో లాగా పెంచి, తెలంగాణ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, పెన్షన్ పెంచుతామని గద్దెనెక్కి 21 నెలలు గడుస్తున్న పెంచుతామన్న పెన్షన్ పెంచకుండా నమ్మకద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెన్షన్ దారుల శక్తి ఏంటో చూపించేందుకె సెప్టెంబర్ 9న లక్షలాది మందితో పరేడ్ గ్రౌండ్లో పెన్షన్ దారుల మహాగర్జన నిర్వహిస్తున్నామని, సభకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి బంగ్లాలో పుట్టాడు, కేసీఆర్ గడిలో పుట్టాడు కాబట్టి వాళ్లకు పేదల బాధలు పట్టవు, నేను పూరి గుడిసెలో పుట్టాను, పేదల బాధలు నాకు తెలుసు కాబట్టే పెన్షన్ పెంచాలని పేదల కోసం రాష్ట్రం మొత్తం తిరుగు తున్నానని అన్నారు.ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేయూత పెన్షన్ 4 వేలు, వికలాంగుల పెన్షన్ 6 వేలు ఇస్తుంటే, రేవంత్ రెడ్డి మాత్రం ఇస్తానన్న పెన్షన్ ఇవ్వకుండా నెలకు వచ్చే పెన్షన్ 2 వేల చొప్పున లెక్కేసిన నెలకు వెయ్యి కోట్లతో 21 నెలలుగా 21వేల కోట్ల రూపాయల డబ్బుల్ని వారికి ఖర్చు చేయకుండా దగా చేశారని అన్నారు. పెన్షన్ మీదనే ఆధారపడి జీవించే ప్రజల్ని గాలికి వదిలేసి పాలన చేసే ముఖ్యమంత్రికి పేదల గోస పట్టదా..? అని ప్రశ్నించారు. పెన్షన్ పై ఇచ్చిన హామీ ప్రకారం నిలబెట్టుకో.. హామీ అమలు చేయడం చేతకాకపోతే రాజీనామా చేసి ఇంట్లో కూర్చో అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పేద వర్గాల పెన్షన్ ను పెంచని ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించకుండా ప్రతిపక్ష పార్టీలు కూడా అన్యాయం చేస్తున్నారని, అనేక అంశాల మీద ప్రభుత్వాన్ని ప్రశ్నించే పార్టీలకు ఈ కాళ్లు లేనోళ్ల, ముసలోళ్ళ సమస్యల మీద ఒక నిమిషం మాట్లాడే తీరిక లేదా అని ప్రశ్నించారు.. ఇప్పటికైనా ప్రతిపక్ష, విపక్ష పార్టీల మౌనం వీడాలని గుర్తు చేశారు.200 ఇస్తున్న పెన్షన్ 2 వేలకు పెరిగిందంటే, వికలాంగులకు 4 వేలు వస్తున్నాయంటే ఆది పాలకుల దయ దక్షణ్యాల వల్ల కాదు, పార్టీల వల్లనో కాదు, పెన్షన్ పెంపు కోసం 13 ఏండ్ల కింద పాలకుల మెడలు వంచేలా లక్షలాది మందితో సభ పెట్టీ కొట్లాట చేస్తానే పెన్షన్ పెరిగిందని అన్నారు. భూస్వాములకు రైతు భరోసాకు, అభివృద్ధి పేరుతో వేల కోట్ల ఖర్చు పెడుతున్నప్పుడు, కాళ్ళు, కళ్ళు, మాట్లాడలేని వికలాంగులకు, వయసు మీద పడిన వృద్ధులకు, భర్త లేకుండా బిడ్డలను పోషించే శక్తీ లేని వితంతువులకు, తీవ్రమైన రోగాలతో చావుతో సావాసం చేస్తున్న కండరాల, రక్త హీనత ఇతర రోగులకు ఎందుకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని పెన్షన్ పెంచకుండ అన్యాయం చేస్తున్నావో ఆ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు .సెప్టెంబర్ 9 డెడ్ లైన్, సెప్టెంబర్ 9 లోపు పెన్షన్ పెంపుతో పాటు మా 15డిమాండ్స్ తీర్చకపోతే, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పేదలకు ద్రోహం చేసిన వారికి పాలించే అర్హత లేదని,లక్షలాది మందితో పరేడ్ గ్రౌండ్లో పెన్షన్ దారుల మహాగర్జన మహాసభతో కుప్ప కూల్చుతామని, పింఛన్దారుల శక్తి ఏందో ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు.ఎం ఆర్ పి ఎస్ పోరాటం తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్య శ్రీ, వికలాంగుల, వృద్ధుల, వితంతువుల పెన్షన్ 200 నుండి 1000, 1500, 2000 సాధించుకొని ఆంధ్రప్రదేశ్ లోనేడు 6000 సాధించడం జరిగిందని, ఆ స్ఫూర్తి తో తెలంగాణా లో కూడా పెన్షన్ 6000 కు, ఇతర డిమాండ్స్ సాధించేవరకు విశ్రమించే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోల్ల నరసింహ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ శంషాబాద్ ఇంచార్జి కొత్తూరు రమేష్ మాదిగ, అధ్యక్షులు చెన్నగండు భాస్కర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ శంషాబాద్ నాయకులు పాల మహేశ్ మాదిగ, రాష్ట్ర బాధ్యులు రత్నం, పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ జయంతి ఉత్సవాలు

**సిపిఎం మండల కార్యదర్శి గుండ గాని గుండ గాని మధుసూదన్**



**నమస్తే భారత్ :-మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండె పూడి గ్రామం కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 375 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గుండా గాని మధుసూదన్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి, బలుగు బలహీన వర్గాల బహుజనుల హక్కుల కోసం పోరాటం ఆయన తెలియజేశారు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న రఘునాథపాలెం గ్రామం నుండి మొదలుకొని, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల వరకు తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ, పాపన్న గౌడ్ మహారాజు దాదాపు 20 కోటలనూ నిర్మించాలని తెలియజేశారు, 12 మందితో మొదలుపెట్టిన తన సైన్యం ఒక గెరిల్లా సైన్యం లాగా 12,000 మందితో విస్తరింప చేశాడని తెలియజేశారు, సర్వాయి పాపన్న లాంటి రాజుల్ని మనం ఈరోజుల్లో ఎంతో స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన గుర్తు చేశారు, ఈ సమాజంలో ఎంతోమంది పుడుతూ ఉంటారు చనిపోతూ ఉంటారు కానీ పాపన్నలాంటి మహానుభావుల్ని ప్రతి సంవత్సరం మనం ఘనంగా జయంతి వర్ధంతిలను నిర్వహించి పాపనస్ఫూర్తితో నూతన బహుజన సమాజాన్ని నిర్మించాలని చెప్పేసి వారు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కేజీ కేసు మండల నాయకులు రేఖ శ్రీనివాస్ , గౌడ పెద్దలు సుధాకర్ , గ్రామ పెద్ద గౌడ్ బోడపట్ల రవి గారు, కందాల రమేష్, రేఖ వెంకన్న బయ్య పిచ్చయ్య భయ్యా పాపారావు రేఖ నరేష్ సోమ గాని శ్రీనివాస్ గుండ గాని యాదగిరి బోడపట్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు

# వసుధ ఫౌండేషన్ ఆర్థిక సాయం


**అనారోగ్య బాధితులకు రూ.10 వేలు సహాయం**
**వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కన్వీనర్ బుద్ధరాజు అందజేత**



**నమస్తే భారత్, పాడూరు, ఆగస్టు -18 :** పోడూరు గ్రామానికి చెందిన రాట్నాల నాగ వెంకట రామకృష్ణ ఇన్ఫెక్షన్ కారణంగా ఎడమ కాలు మోకాలు వరకు వైద్యులు తొలగించారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి ఉచిత ఫౌండేషన్ అండగా నిలిచింది. ఫౌండేషన్ కన్వీనర్ పి. బుద్ధ రాజు ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆదేశాల మేరకు ఆ సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా అనారోగ్య బాధితుడు రామకృష్ణ, కుటుంబ సభ్యులు ఫౌండేషన్ సేవలను అభినందిస్తూ చైర్మన్ మంతెన వెంకటరామరాజు, కన్వీనర్ పొద్దు రాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ం

# రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : సొసైటీ చైర్మన్ రామకృష్ణ

**ఘనంగా సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం**
**ముఖ్య అతిథిగా పితాని వెంకట్, పార్టీ శ్రేణులు**



**నమస్తే భారత్, పోడూరు, ఆగస్టు -18:**
పండితవిల్లూరు సొసైటీ అభివృద్ధికి, రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన త్రిసభ్య కమిటీ చైర్మన్ పిల్లి రామకృష్ణ అన్నారు.పండితవిల్లూరు సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం అట్టహాసంగా, ఘనంగా నిర్వహించారు. ఆచంట ఎమ్మెల్యే శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, టిడిపి పోలీస్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశానికి రైతే వెన్నుముకని, రైతుల అభివృద్ధికి సొసైటీలు ఏర్పాటు జరిగిందని అన్నారు. పిల్లి రామకృష్ణ రైతు కావడం, వారి సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి మేలు జరుగుతుందన్నారు. అధ్యక్షుడిగా పిల్లి రామకృష్ణ , సభ్యులుగా నామాల శ్రీనివాసు, కడలి విజయ లక్ష్మీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గణపతినీడి రాంబాబు మాట్లాడుతూ సొసైటీ ద్వారా నూతన పాలకవర్గం రైతులుకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి కొరిపల్లి రామచంద్రరావు, మాజీ సర్పంచి మాజీ సొసైటీ అధ్యక్షులు కానుమిల్లి మోహనరావు, జడ్పిటిసి మాజీ సభ్యుడు బొక్క నాగేశ్వరావు, టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు, పెనుమంట్ర నీటి సంఘం డిసి చైర్మన్ కర్రీ బుల్లి రామిరెడ్డి, మార్టేరు టిడిపి గ్రామ అధ్యక్షులు కోనాల శ్రీనివాసరెడ్డి, మార్టేరు మాజీ సర్పంచి కారేపల్లి భాస్కరరావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు నామాల శ్రీనివాస్, కార్యదర్శి పుట్ల సుబ్రహ్మణ్యం, పోడూరు నీటి సంఘం అధ్యక్షులు కే రామకృష్ణ, శివాలయం చైర్మన్ దొంగ నాగేంద్ర, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు లింగోలు శ్రీనివాస్, టిడిపి నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, సదమల్ల బుల్లిరాజు, తోట రామకృష్ణ, వాసంశెట్టి బాబురావు పాల్గొన్నారు.

# డిపిటి, టిడి టీకాలను వినియోగించుకోవాలి : వైద్యాధికారిణి సుప్రజ

**వ్యాక్సినేషన్ వినియోగించుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలి**



**నమస్తే భారత్, పోడూరు, ఆగస్టు -18:** డిపిటి, టిడి ప్రత్యేక వ్యాక్సినేషన్ క్యాంప్ ద్వారా టీకాలను వినియోగించుకునేలా తల్లిదండ్రులు సహకరించాలని పోడూరు పిహెచ్సి వైద్యాధికారిణి డి సుప్రజ తెలిపారు. సోమవారం పీహెచ్సీ పరిధిలోని అన్ని పాఠశాలల్లో వైద్య సిబ్బంది క్యాంప్ నిర్వహించి టీకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి డి.సుప్రజ మాట్లాడుతూ ఈనెల 18 నుండి 23 వరకు ఐదేళ్ల నుండి ఏడేళ్ల పిల్లలకు బూస్టర్ డోస్, పదేళు పూర్తయిన పిల్లలకు టీడీ టీకా, పదహారేళ్ల పిల్లలకు టీడీ టీకా వేయించుకోవాలన్నారు. ఈ క్యాంప్ నిమిత్తం పీహెచ్సీ పరిధిలో ఏఎన్ఎం ల వారీగా ప్రణాళిక బద్దంగా టీ కారణం సిద్ధం చేశామన్నారు. అంగన్వాడీ , పంచాయతీ రాజ్, విద్యాశాఖ సిబ్బంది సమన్వయంతో క్యాంప్ ను విజయవంతం చేయాలని సూచించామన్నారు. ప్రతి నెల ప్రతినెలా జరిగే క్యాంపులో టీకా వేయించుకున్న వారు మరల వేయనవసరం లేదని విజ్ఞప్తి చేశారు.

# ఇదొక ‘చెత్త’ సర్కారు ఎక్స్ వేదికగా కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండి పడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ‘ఇదొక ‘చెత్త’ సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.’ అని కేటీఆర్ పేర్కొన్నారు.‘బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం ‘ఆర్ఆర్ ట్యాక్స్’ వసూళ్లలో బిజీగా ఉన్నారు..!’ అంటూ కాంగ్రెస్ సర్కార్పై ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే.. పాలకులు మాత్రం ఆర్ఆర్ ట్యాక్స్ వసూళ్లలో బిజీగా ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి విధానాలతో ప్రజలు అల్లడిపోతున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎక్కడ ప్రసంగం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు లేకుండా ఆ ప్రసంగాన్ని పూర్తి చేయరని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో భవిష్యత్తులో రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారని చెప్పుకొచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ తన పట్టు సాధిస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు

# హైదరాబాద్ కూకట్పల్లిలో దారుణం, ఇంట్లో ఒంటరిగా ఉన్న పన్నెండేళ్ల బాలిక హత్య

**ఆగస్టు 18:** కూకట్పల్లిలో ఘోరం జరిగింది. పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. బాలిక తల్లిదండ్రులు ఆఫీస్లకు వెల్లిన సమయంలో ఒంటరిగా ఉన్న కూతుర్ని అత్యంత పాశవికంగా చంపేసి పరారయ్యారు దుండగులుకూకట్పల్లి సంగీత్ నగర్లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీన చేరుకున్నారు.పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఆరుగురు బలి

**హైదరాబాద్ :** ప్రభుత్వం, అధికారుల బాధ్యతా రాహిత్యం, నిర్లక్ష్యం కారణంగానే ఎంతో భవిష్యత్ ఉన్న ఆరుగురు యువకులు బలయ్యారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాంతపూర్ లోని గోఖలే నగర్ లో శ్రీ కృష్ణుని శోభాయాత్ర సందర్భంగా విద్యుత్ షాక్ ప్రమాదం జరిగి ఆరుగురు మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, పలువురు నాయకులతో కలిసి మృతుల నివాసాలకు వెళ్ళి బాధిత కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రమాదకరంగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలను తొలగించాలని స్థానిక ప్రజలు అనేక సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని, ప్రమాదం జరిగిన తర్వాత అర్ధరాత్రి ఆఘమేఘాల మీద తొలగించారని ధ్వజమెత్తారు.

# ఇదొక ‘చెత్త’ సర్కారు ఎక్స్ వేదికగా కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండి పడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ‘ఇదొక ‘చెత్త’ సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.’ అని కేటీఆర్ పేర్కొన్నారు.‘బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం ‘ఆర్ఆర్ ట్యాక్స్’ వసూళ్లలో బిజీగా ఉన్నారు..!’ అంటూ కాంగ్రెస్ సర్కార్పై ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే.. పాలకులు మాత్రం ఆర్ఆర్ ట్యాక్స్ వసూళ్లలో బిజీగా ఉన్నారని కేటీఆర్ విమర్శించారు.



## ప్రేయసితో సీక్రెట్‌గా ఎంగేజ్‌మెంట్ చేసుకున్న సింగర్ రాహుల్ సిప్లిగంజ్

బిగ్ బాస్ సీజన్ 3 విన్నర్, ఆర్‌ఆర్‌ఆర్‌లోని 'నాటు నాటు' పాటతో ఆస్కార్ విజేతగా నిలిచిన రాహుల్ సిప్లిగంజ్ తన ప్రేయసి హరిణి రెడ్డితో నిశ్చితార్థం చేసుకున్నాడు. ప్రస్తుతం వీరి ఎంగేజ్‌మెంట్ తాలూకు ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. నిన్న వీరి ఎంగేజ్‌మెంట్ హైదరాబాద్‌లో కొంతమంది అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగినట్టు సమాచారం. అయితే, రాహుల్ సిప్లిగంజ్ ప్రతి చిన్న విషయాన్ని కూడా అభిమానులతో షేర్ చేసుకుంటూ ఉంటాడు. కానీ, తన జీవితంలో ఇంత ముఖ్యమైన వేడుకను మాత్రం చాలా సీక్రెట్‌గానే ఉంచడం హాట్ టాపిక్‌గా మారింది. రాహుల్ కానీ, అతని కుటుంబ సభ్యులెవరూ కూడా ఈ ఎంగేజ్‌మెంట్ ఫొటోలను అధికారికంగా విడుదల చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం బాగా వైరల్‌గా మారాయి. దీంతో పలువురు అభిమానులు, నెటిజన్లు రాహుల్ సిప్లిగంజ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.కాగా, రాహుల్‌కు కాబోయే అర్ధాంగి హరిణి రెడ్డి గురించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. నిశ్చితార్థం సందర్భంగా రాహుల్– హరిణి రెడ్డి కలర్ ఫుల్ డ్రెస్సుల్లో మెరిసిపోయారు. మొత్తానికి ఈ జంట చూడముచ్చటగా ఉందంటూ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అలాగే తన పెళ్లిపై రాహుల్ అధికారిక ప్రకటన కోసం కూడా ఆయన ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఇదిలా ఉంటే... నాటు నాటు పాటతో ఆస్కార్ అవార్డ్ అందుకున్న రాహుల్ సిప్లిగంజ్‌కి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కోటి రూపాయల చెక్‌ని అందించిన విషయం తెలిసిందే.

## కన్నడ భామ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్టు

బీర్బల్ మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన రుక్మిణి వసంత్, సప్త సాగరాలు దాటి సైడ్ ఎ, సైడ్ బి సినిమాలతో విపరీతమైన క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం కన్నడ, తమిళ, తెలుగు భాషల్లో నటిస్తూ భారీ డిమాండ్ ఉన్న టాలెంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా రుక్మిణి ఎదిగారు. విజయ్ సేతుపతి సరసన ఏస్ సినిమాలో నటించి కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణి రీసెంట్ గానే కాంతార చాప్టర్1 షూటింగ్ లో జాయిన్ అయ్యారు.కాంతార1 తో పాటూ శివ కార్తికేయన్ తో కలిసి రుక్మిణి ఓ సినిమా చేస్తున్నారు. అది కాకుండా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా రుక్మిణి హీరోయిన్ గా నటించనున్నారు. అయితే ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టులో రుక్మిణి చోటు దక్కించుకుందనే విషయం ఆమెను మరోసారి వార్తల్లో నిలిపింది.అదే యష్ హీరోగా వస్తోన్న టాక్సిక్. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల తర్వాత యష్ చేస్తున్న సినిమానే టాక్సిక్. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. టాక్సిక్ కోసం ఇప్పటికే పలు భాషల నుంచి స్టార్లను తీసుకోగా ఇప్పుడు కన్నడ ఇండస్ట్రీ నుంచి రుక్మిణి కూడా తోడైనట్టు తెలుస్తోంది. కియారా అద్వానీ, నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా లాంటి భారీ తారాగణంతో పాటూ రుక్మిణి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు.టాక్సిక్ లో రుక్మిణి నటిస్తుందనే విషయాన్ని మేకర్స్ ఇంకా అధికారికంగా అనౌన్స్ చేయకపోయినప్పటికీ ఇప్పటికే ఈ సినిమా కోసం రుక్మిణి పలు షెడ్యూళ్ల షూటింగ్ ను కూడా పూర్తి చేశారని శాండిల్‌వుడ్ వర్గాల నుంచి లీకులందుతున్నాయి. ఇంగ్లీష్, కన్నడ భాషల్లో సమాంతరంగా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమా వచ్చే ఏడాది మార్చి 19న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



## రావు బహదూర్ టీజర్.. 'మహా' అద్భుతం..!

ఏదైనా సినిమా మీద ఆడియన్స్ లో ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసేదే టీజర్. ఫస్ట్ లుక్ టీజర్ తోనే ఆడియన్స్ ని ఎగ్జైట్ అయ్యేలా చేస్తే సినిమా కోసం వాళ్లే ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసేలా వెయిట్ చేస్తారు. ఐతే కమర్షియల్ సినిమాల్లో ఈ లెక్కలు ఎలా ఉన్నా ఒక ఎక్స్ పెరిమెంట్ సినిమాకు మాత్రం టీజరే మ్యాజిక్ చేస్తుంది. అలా ఆడియన్స్ ని ఎంగేజ్ చేసేలా వచ్చిన టీజర్ రావు బహదూర్. వెంకటేష్ మహా డైరెక్షన్ లో సత్యదేవ్ నటిస్తున్న ఈ సినిమా టీజర్ రిలీజైంది. ఈ టీజర్ చూస్తేనే ఎప్పుడెప్పుడు సినిమా చూసేద్దామా అన్నంత ఎగ్జైట్మెంట్ కలిగింది. ఇంతకీ టీజర్ విషయానికి వస్తే ఒక పెద్ద బంగ్లా.. అందులో ఒక వింత మనిషి.. అనుమానం పెనుభూతం అంటూ అతను ఒక కథ చెబుతుంటాడు. ఆ విజువల్స్, ఆ టేకింగ్, ఆ అప్పియరెన్స్ అంతా ఒక కొత్త క్రియేషన్ లా అనిపిస్తుంది. కేరాఫ్ కంచెరపాలెం నుంచి వెంకటేష్ మహా మీద అంచనాలు పెరిగాయి. నెక్స్ట్ ఉమామహేశ్వర ఉగ్రరూపస్య సినిమా కూడా ఇంప్రెస్ చేసింది. ఇప్పుడు ఆ డైరెక్టర్ మహా అద్భుతంగా చేస్తున్న సినిమా రావు బహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ డిఫరెంట్ క్యారెక్టరైజేషన్ కూడా తన వర్సటాలిటీ చూపించేలా ఉంది.వెంకటేష్ మహా ఉగ్రరూపస్య.. రావు బహదూర్ సినిమాను %+వీదీ% ప్రొడక్షన్స్ బ్యానర్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు సమర్పిస్తున్నారు. శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్, %ూాయా% మూవీస్ లో చింతా గోపాలకృష్ణ రెడ్డి, అనురాగ్ రెడ్డి, శరత్ చద్ర ఈ సినిమా నిర్మిస్తున్నారు. సినిమాలో సత్యదేవ్ కి జతగా దీప థామస్ నటిస్తుంది. మరి టీజర్ తో ఇంప్రెస్ చేసిన ఈ సినిమా వెండితెర మీద ఎలాంటి అద్భుతాలు చేస్తుందో చూడాలి. సత్యదేవ్ తో వెంకటేష్ మహా ఉమామహేశ్వర ఉగ్రరూపస్య సినిమా చేశాడు. ఆ సినిమా తర్వాత మళ్లీ వెంకటేష్ మహా రావు బహదూర్ చేస్తున్నాడు. ఈమధ్యనే కింగ్ డం సినిమాలో శివ రోల్ లో తన నటనతో మెప్పించాడు సత్యదేవ్.



## అడ్డాల శ్రీకాంత్ తో.. అబ్బవరం కిరణ్..!





టాలీవుడ్ యంగ్ హీరోల్లో కిరణ్ అబ్బవరం నూతన ఉత్సాహంతో సినిమాలు చేస్తున్నాడు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చిన కిరణ్ అబ్బవరం తన సత్తా చాటుతున్నాడు. అఫ్కోర్స్ కెరీర్ లో ఎత్తు పల్లాలు కామనే కానీ హీరోగా ఒక ఐడెంటిటీ సంపాదించడంలో సక్సెస్ అయ్యాడు. క ముందు వరకు కిరణ్ పని అయిపోయింది అనుకున్న వారికి క తో షాక్ ఇచ్చాడు. నెక్స్ట్ దిల్ రూబా టార్గెట్ మిస్ అయినా మళ్లీ కె ర్యాంప్ తో హిట్ టార్గెట్ పెట్టుకున్నాడు. కిరణ్ అబ్బవరం కె ర్యాంప్ నుంచి రీసెంట్ గా వచ్చిన టీజర్ కూడా ఇంప్రెస్ చేసింది.ఇదిలాఉంటే కిరణ్ అబ్బవరం ఒక క్రేజీ కాంబినేషన్ ని సెట్ చేసుకున్నట్టు తెలుస్తుంది. నెక్స్ట్ అతను ఒక పాపులర్ డైరెక్టర్ తో సినిమా చేస్తున్నాడట. అతను ఎవరో కాదు శ్రీకాంత్ అడ్డాల. కొత్త బంగారు లోకం సినిమాతో తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ కొట్టాడు శ్రీకాంత్ అడ్డాల. అతను లాస్ట్ ఇయర్ పెదకాపు అంటూ ఒక అటెంప్ట్ చేశాడు. కానీ ఆ సినిమా పెద్దగా వర్క్ అవుట్ కాలేదు.పెదకాపు సక్సెస్ అయ్యుంటే సీన్ వేరేలా ఉండేది కానీ అది ఫ్లాప్ అవ్వడంతో డైలమాలో పడ్డాడు శ్రీకాంత్ అడ్డాల. ఐతే రీసెంట్ గా అతను కిరణ్ అబ్బవరంకు ఒక స్టోరీ చెప్పాడట.

## ఒకే ఈవెంట్‌లో మెరిసిన విజయ్–రష్మిక..

అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించిన వార్షిక 'ఇండియా డే పరేడ్' ఘనంగా జరిగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయ ఉత్సవాలుగా జరుపుకునే క్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ప్రతి ఏటా ఈ పరేడ్‌ను నిర్వహిస్తోంది. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అమెరికాలో అతిపెద్ద భారతీయ పరేడ్ అయిన 'ఇండియా డే పరేడ్'ను ఈసారి కూడా అంతే ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వేలాదిమంది భారతీయ అమెరికన్లు హాజరయ్యారు. ప్రముఖ సినీతారలు రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా హాజరై పరేడ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కొన్ని రోజులుగా ఈ జంట రిలేషన్‌లో ఉందంటూ పుకార్లు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయ్–రష్మిక తాలూకు న్యూయార్క్ పరేడ్ ఫొటోలు, వీడియోలు ఇప్పుడు మరోసారి నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇక, ఈ జంట 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' వంటి చిత్రాల్లో కలిసి నటించిన విషయం తెలిసిందే. అయితే, త్వరలోనే రష్మిక, విజయ్ హీరోహీరోయిన్లుగా మరో మూవీ తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ దర్శకుడు రాహుల్ సంకృత్యాయన్ దర్శకత్వంలో మరోసారి ఈ జంట అభిమానులకు కనువిందు చేయనుందని సమాచారం. పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనుంది.



## హే భగవాన్ గ్లింప్స్.. నవ్వించడానికి

ముందు షార్ట్ ఫిలింస్ లో ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ వచ్చిన సుహాస్ ఈమధ్య లీడ్ రోల్ సినిమాలు చేస్తూ సక్సెస్ ఫుల్ కెరీర్ కొనసాగిస్తున్నాడు. లో బడ్జెట్ సినిమాలే అయినా మంచి కంటెంట్ తో వస్తున్న సుహాస్ సినిమాలు మంచి సక్సెస్ అందుకుంటున్నాయి. అఫ్కోర్స్ ఫ్లాపులు కూడా ఉన్నాయి. కానీ వాటిని సుహాస్ బ్యాలెన్స్ చేస్తున్న తీరు బాగుంది. ఈమధ్యనే ఓ భామ అయ్యో రామ సినిమాతో వచ్చిన సుహాస్ లేటెస్ట్ గా హే భగవాన్ అంటూ వస్తున్నాడు. సుహాస్ అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్.. హే భగవాన్ సినిమా టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సినిమాను త్రిషూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్ లో బి. నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ మూవీని గోపీ అచర డైరెక్ట్ చేస్తున్నారు. సుహాస్ తో అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ లో నటించిన సుహాని నాగరం ఈ సినిమాలో సుహాస్ తో జత కడుతుంది. ఇక గ్లింప్స్ విషయానికి వస్తే సుహాస్ ఫ్యామిలీ ఒక బిజినెస్ చేస్తుంది. ఆ బిజినెస్ ఏంటన్నది చెప్పకుండా హీరోయిన్ ని పడేస్తాడు. తీరా హీరోయిన్ కి ఆ బిజినెస్ గురించి తెలిసి హీరోని అడుగుతుంది. ఇంతకీ ఆ బిజినెస్ ఏంటి.. ఇలాంటి బిజినెస్ కూడా చేస్తారా అని హీరోయిన్ ఎందుకు అడిగింది. బిజినెస్ గురించి అడిగితే సుహాస్ తండ్రి అదే మన వీకే నరేష్ చెప్పను బ్రదర్ అని ఎందుకు అన్నాడు. ఈ వివరాలన్నీ తెలియాలంటే హే భగవాన్ చూడాల్సిందే.



Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567